


విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 08-08-2024 సంపుటి : 06 సంచిక : 319 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఘనంగా చేనేత దినోత్సవం..

### ఎగ్జిబిషన్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



అమరావతి: (ఆగస్టు 7 ) ( విభారె) : జాతీయ చేనేత దినోత్సవం. సందర్భంగా సీఎం చంద్ర బాబు చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేతకారుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విజయవాడలోని స్టెల్లా ఆడిటోరియంలో చేనేత ఎగ్జిబిషన్‌ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులు నేసిన చీరలను ఎగ్జిబిషన్ సెంటర్లో ప్రదర్శించనున్నారు. స్టాల్ ప్రారంభించిన అనంతరం ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి చేనేత దుస్తులను చంద్రబాబు స్వయంగా పరిశీలించారు.సుమారు 80కి పైగా స్టాల్స్‌లో చేనేత దుస్తులు ఉంచారు. చేనేత కార్మికులను ప్రోత్సహించే దిశగా ఈ ఎగ్జిబిషన్‌ని ప్రారంభించినట్లుగా సీఎం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బోండా ఉమా, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, హ్యాండ్లూమ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీత, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గుమ్మళ్ల సృజన, పురపాలక కమిషనర్ ధ్యాన చంద్ర తదితరులు పాల్గొన్నారు.చేనేతలను ప్రోత్సహించాలి..జాతీయ చేనేత దినోత్సవాన్ని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేనేత సంఘాలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఇకపై తాను ప్రతి శుక్రవారం చేనేత వస్త్రాలు ధరిస్తానని పేర్కొన్నారు. పార్లమెంట్‌కు సైతం చేనేత వస్త్రాలు ధరించి వెళ్తానని వెల్లడించారు.విజయనగరం జిల్లా లావేరు గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు, లక్ష్మీ అనే కార్మికులు మగ్గంపై ప్రధాని మోదీ చిత్రపటాన్ని నేశారని ఆయన తెలిపారు. ఆ చిత్రపటంతోపాటు మోదీకి చేనేత వస్త్రాలు అందించినట్లు చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నమాదిరిగానే, చేనేత కుటుంబాలను ప్రోత్సహించాలి. సీఎం చంద్రబాబు చేనేత కుటుంబాలను అనేక విధాలుగా ఆదుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలి. అలాంటప్పుడే వారి కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుంది" అని కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# వైసీపీలో ఉన్న నేతలు, ఇతర పార్టీల్లోకి రావడానికి క్యూ



విజయవాడ, (ఆగస్టు 7) అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోర ఓటమితో పరాభవం ముటగట్టుకున్న వైసీపీకి మరో షాక్ తగలబోతోందా. అంటే అవుననే సంకేతాలిస్తున్నాయి తాజా పరిణామాలు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీలో ఉన్న నేతలు, కార్యకర్తలు ఇతర పార్టీల్లోకి రావడానికి క్యూ కడుతున్నారు. ఆ పార్టీపై ప్రజల్లో విపరీతంగా పెరిగిన అసహనంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో.. మరో పదేళ్ల వరకు వైసీపీకి రాజకీయ భవిష్యత్తు ఉండదనే అంచనాల నడుమ నేతలు, కార్యకర్తలు తలొదిక్కున చూస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడలో వైసీపీ భారీ షాక్ తగలబోతోంది. ఆ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరిని బుధవారం ఆయన నివాసంలో కలిశారు.

# 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలు ఇవ్వండి

### జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07-జిల్లాలోని రైతాంగం 75 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వ్యవసాయ రంగాన్ని మరింత విస్తరించేందుకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తీవ్ర కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయం, ఉద్యానం, ఇరిగేషన్, పరిశ్రమలు, అటవీ, మైనింగ్, నీటి వనరులు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఎనర్జీ, పశు సంవర్ధకం, మత్స్య శాఖ, తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల సదస్సులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారని ఈమేరకు జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు సంబంధించిన అన్ని శాఖలకు వంద రోజుల్లో చేపట్టాల్సిన పనులపై నివేదికలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి 2.3 లక్షల హెక్టార్లలో మాత్రమే రైతులు సాగు చేసుకుంటున్నారని పంటన విత్తు విస్తీర్ణాన్ని 3 లక్షల హెక్టార్లు పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు. కొంతమంది రైతులు ఒక పంటకే పరిమితమవుతున్నారని రెండు, మూడు పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రైతులు ప్రోటీన్లతో కూడిన వరి నాట్లను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అధునాతన వ్యవసాయ పద్ధతులు వినియోగించి రైతులకు ఖర్చులు తగ్గిస్తూ ఉత్పాదకత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష ఎకరాలలో సాంప్రదాయ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు అవసరమయ్యే ఇన్పుట్లను సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల పట్టణంలో ఉన్న సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ లో



మరమ్మత్తులకు అవసరమయ్యే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. జిల్లాకు కేటాయించిన 27 వేల సిసిఆర్సి కార్డులు విఆర్ఓ నుండి ప్రతి రైతు చేతికి వెళ్లడంతో పాటు పంట రుణాలు కూడా త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశానికి సంబంధించి ఫైల్ సర్క్యులేట్ చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కంప్యూట్రైజేషన్ చేసి సామర్థ్యాన్ని పెంచడంతోపాటు నాబార్డ్ సహకారంతో రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సంఘాల గోడౌన్లను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత సహకార సంఘాలకు అప్పగించాలన్నారు.పశు వైద్య సంచార వాహనాలను రైతుల ముంగిటకు తీసుకువెళ్లి పశు వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని పశుసంవర్ధక శాఖ జెడిని ఆదేశించారు. పశుసంపదకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో పశుగ్రాస విత్తనాలను వేసి పంట ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

# ఉత్తమమైన మద్యం విధానం అందుబాటులోకి: సీఎం

అమరావతి ఆగస్టు 7 ( విభారె) :ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. మద్యం తయారీకి 16 శాతం ఖర్చు అవుతుంటే, 84 శాతం ఆదాయం తమ జేబుల్లోకి వచ్చేలా అమ్మకాలు జరిపారని మండిపడ్డారు. ఆదాయం ప్రభుత్వానికి రాకుండా వైసీపీ నేతలు దోచేశారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కూడా పణంగా పెట్టి నాసిరకం బ్రాండ్లు తెచ్చారన్నారు. 2014 - 2019 మధ్య అన్ని బ్రాండ్ల్ అందుబాటులో ఉంచామన్నారు. నేతల జేబులు నింపుకునేందుకే ఎక్కడా డిజిటల్ పేమెంట్లు చేయలేదన్నారు. రాష్ట్రంలో అక్టోబర్1 నాటికీ ఉత్తమమైన మద్యం విధానం అందుబాటులోకి




తీసుకొద్దామని సీఎం అన్నారు. ఈలోపు యూపీ, తెలంగాణ, కర్ణాటక, , రాజస్థాన్, కేరళ తదితర రాష్ట్రాల్లో మద్యం విధానాలు అధ్యయనం చేసి ఉత్తమమైనది రూపొందించాలని.. ఇందుకు మంత్రివర్గ ఉపసంఘం కూడా ఏర్పాటు చేద్దామని అన్నారు. రీ సర్వే వివాదాలు మూడు నెలల్లో పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిద్దామన్నారు. రీ సర్వే కు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న వాటిని కూడా అధ్యయనం చేయాలని మంత్రులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికంగా రెవెన్యూ సంబంధించినవే ఉన్నాయన్నారు. భూముల రీ సర్వే పేరుతో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మలు తుడిచేసి ప్రభుత్వ అవసరాలకు వినియోగిద్దామన్నారు. నదుల అనుసంధానం, సాగు తాగుకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేద్దామన్నారు. నీటిని సద్వినియోగం చేసుకుని చెరువులు నింపుకునేలా మంచి ప్రణాళికలు రూపొందిద్దామని చెప్పారు.

# చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా

### యువత కూడా చేనేత వస్త్రాలు ధరిస్తే మంచిది
### చేనేతకు జీవం పోయాల్సిన బాధ్యత అందరిదీ
### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రకటన

విజయవాడ,ఆగస్ట్7(( విభారె) :అతిపెద్ద అసంఘటిత రంగాల్లో ఒకటైన చేనేత పరిశ్రమను ఆదుకోవడానికి ఏపీ కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొ న్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చేనేత రంగానికి జీవం పాయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని గతంలోనే చెప్పానని, చెప్పినట్లే చేనేత వస్త్రాలు ధరిస్తానని వెల్లడించారు. యువత, ఉద్యోగులు కూడా చేనేత వస్త్రాలు ధరించాలని సూచించారు. నేతన్నలు, చేనేత పరిశ్రమకు మా ప్రభుత్వం భరోసా ఇస్తుందని వివరించారు. చేనేత శాఖల్లో సంస్కరణలు తీసుకొచ్చి ఆదుకుంటామని పేర్కొన్నారు. ఏపీలో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామని అన్నారు. వారంలో ఒక్కరోజైనా ప్రజలు చేనేత వస్త్రా



లు ధరించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి... చేనేత వస్త్రాలకు ప్రతీకలుగా ఉన్నాయని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన చేనేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపింది. అలాంటి చేనేత రంగానికి జీవంపోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుంది. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహమివ్వాల్సిన అవసరం ఉంది. కొన్నేళ్ల కిందట నేను చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను అని చెప్పాను. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నాను. అదే విధంగా యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుందని అన్నారు.

## నారా లోకేష్ ని కలిసిన మన్నే సుబ్బారెడ్డి...



విభారేన్యూస్‌డోన్‌మాప్రతి నిధి: -జూలై 8 అమరావతిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంత్రి వర్యులు నారా లోకేష్‌బాబునిమర్యాద పూర్వకంగాకలిసిన గౌరు వెంకట రెడ్డి రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

## 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 3న ఉప ఎన్నికలు..

### తెలంగాణలో ఒక స్థానానికి పోలింగ్

న్యూఢిల్లీ : రాజ్యసభలో ఖాళీ అయిన 12 స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 9 రాష్ట్రాల్లో 12 స్థానాలకు సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక అయ్యారు. ఇక తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. కే కేశవరావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.ఈ ఉప ఎన్నికలకు సంబంధించి ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఆగస్టు 21. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోపు, బీహార్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 27వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

# సంపాదకీయం

గురువారం 08-08-2024

## మార్కెట్లను ముంచెత్తుతున్న మాంద్యం భయం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ముగుస్తున్నాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచే భారీ నష్టాలతో మొదలైంది. 2400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ 2600 పాయింట్ల వరకు నష్టాలను చూసింది. ఇక నిఫ్టీ సైతం ట్రేడింగ్ ప్రారంభం నుంచే నష్టాలు చూసింది. చివర్లో కోలుకుని 24,000కి పైన ముగిసినప్పటికీ మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో 729 పాయింట్ల నష్టంలో 23,983 వద్ద ట్రేడ్ అయింది. గత వారం 25 వేల మార్కును తాకి రికార్డు సృష్టించిన నిఫ్టీ వారం చివర్లో మాత్రం అమ్మకాల తాకిడిని ఎదుర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా వస్తోన్న ప్రతికూల సంకేతాలతో దేశీయ మార్కెట్లూ నష్టాలు చవిచూశాయి. అమెరికా విడుదల చేసిన జులై నెల జాబ్స్ డేటాలో అంచనాల కంటే ఉద్యోగాల కల్పన తగ్గిపోయినట్లు తేలింది. నిరుద్యోగ రేటు మూడేళ్ల గరిష్ఠానికి చేరింది. దీంతో ఆ దేశంలో మాంద్యం భయం మొదలైంది .దీంతో అక్కడి మార్కెట్లు నష్టాలు ఎదుర్కొంటున్నాయి. దీంతోపాటు మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడు నెలల కనిష్ఠానికి పడిపోయింది. 2011 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తర్వాత జపాన్ నిక్కీ ఇంత పెద్ద మొత్తంలో నష్టాలను చూడడం మళ్లీ ఇప్పుడే. తైవాన్‌లోని ప్రధాన స్టాక్ సూచీ కూడా 7.7 శాతం నష్టపోయింది. చిప్ దిగ్గజం టీఎస్ఎంసీ షేర్లు 8.4 శాతం పడిపోయాయి. దక్షిణ కొరియా కోస్పి ఇండెక్స్ 6.6 శాతం పడింది. శాంసంగ్‌తో పాటు చిప్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు నష్టాలు పాలయ్యాయి. క్రిప్టోకరెన్సీలు కూడా నష్టాలను ఎదుర్కొన్నాయి. ఒక బిట్ కాయిన్ ధర 53 వేల డాలర్లకు చేరుకుంది. ఫిబ్రవరి నుంచి ఇదే కనిష్ఠ స్థాయి. భారత్, తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లు నష్టాలను నమోదు చేశాయి. స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోతుండటంతో డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ కూడా జీవన కాల కనిష్ఠ స్థాయిలకు పడిపోయింది. డాలర్ మారకంలో రూపాయి విలువ శుక్రవారం రూ. 83.75గా ఉంటే.. సోమవారం రూ. 83.85 వద్ద ట్రేడైంది. ఇదే సమయంలో బ్యాంకు ఆఫ్ జపాన్ వడ్డీ రేట్లను పెంచడంతో అమెరికా డాలర్‌తో పోలిస్తే యెన్ బలపడింది. విదేశీ ఇన్వెస్టర్లకు టోక్యో స్టాక్స్ మరింత ఖరీదైనవిగా మారాయి. గ్లోబల్ మార్కెట్ల పతనం, అమెరికాలో మాంద్యం భయాలు, జియోపాలిటిక్స్ కారణంగా రూపాయి విలువ పడిపోయిందని విశ్లేషకులు చెప్పినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ పేర్కొంది. అమెరికాలో మాంద్యం భయాలతో భారత్, ఎమర్జింగ్ మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున నిధులు తరలిపోతున్నాయని విశ్లేషకులు చెప్పారు. జులై జాబ్స్ డేటా అంచనాల కంటే తగ్గడంతో అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్లకు కోత పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. వాస్తవానికి ఇటీవల బలహీనమైన ఆర్థిక డేటా మధ్య అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రధాన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. దీనికి తోడు అమెరికా రానున్న కాలంలో మానిటరీ పాలసీ కింద వడ్డీ రేట్లను వేగంగా సెప్టెంబర్ నుంచి తగ్గిస్తుందనే ఊహాగానాలు ఈ పరిస్థితులకు దారి తీశాయి. అమెరికాలో జూన్ డేటా ప్రకారం ఊహించిన స్థాయిలో ఉద్యోగాల కల్పన కూడా జరగలేదని డేటా వెల్లడించింది. అయితే సెప్టెంబర్ 17-18 మధ్య జరగనున్న సమావేశంలో అర శాతం వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించవచ్చును అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే గోల్డ్ మాన్ సాచ్స్, సిటీ గ్రూప్, జేపీ మోర్గన్ చేజ్ వంటి ప్రముఖ సంస్థలు సైతం సెప్టెంబర్, డిసెంబర్ సమావేశాల్లో వడ్డీ రేట్ల తగ్గింపు ప్రకటన ఉండొచ్చని ఇప్పటికే సూచిస్తున్నాయి. ఏఖ మోర్గాన్ కూడా ఫెడ్ తదుపరి షెడ్యూల్ సమావేశానికి ముందు ఆఫ్-సైకిల్ రేటు తగ్గింపుకు బలమైన అవకాశాన్ని సూచించింది. గ్లోబల్ మార్కెట్లు ఫెడ్ జాగ్రత్త వైఖరికి ప్రతికూలంగా ప్రతిస్పందించాయి. జపాన్ నిక్కీ ఇండెక్స్ సోమవారం 14 శాతానికి పైగా పడిపోయింది. బ్యాంక్ ఆఫ్ జపాన్ బిగుతును కొనసాగిస్తుందనే అంచనాలతో యెన్ ఒక శాతం కంటే ఎక్కువ ర్యాలీ చేసింది. జూ ఫ్యూచర్స్ పడిపోయాయి. ఎడఖ 500 ఫ్యూచర్స్ 2.64 శాతం తగ్గగా, నాస్డాక్ ఫ్యూచర్స్ దాదాపు 5 శాతం తగ్గాయి. చాలా మంది ఈ సారి షెడ్యూల్ మీటింగ్ ముందే ఫెడ్ రేట్ల తగ్గింపుకు వెళ్లొచ్చని బెట్ వేస్తుండగా, బలమైన కారణాలు లేకుండా ఇకపై రేట్లతగ్గింపులను ఆపలేదని నిపుణులు ఊహిస్తున్నారు. ఇదే క్రమంలో వడ్డీ రేట్లను రెండు దశాబ్దాల గరిష్ఠ స్థాయిలో ఉంచాలన్న ఫెడ్ నిర్ణయం వల్ల ఆర్థిక వ్యవస్థ మరింత మందగించే ప్రమాదం ఉందన్న ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో గోల్డ్‌మన్ సాచ్స్ ఆర్థికవేత్తలు వచ్చే ఏడాది అమెరికా మాంద్యం సంభావ్యతను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచారు. అయితే తిరోగమనానికి భయపడకుండా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా చెడు వార్తల కారణంగా బేర్స్ రంగంలోకి దిగటంతో గ్లోబల్ మార్కెట్లు కుదేలవుతున్నాయని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ రీసెర్చ్ హెడ్ సంతోష్ మీనా పేర్కొన్నారు. జపాన్‌లో వడ్డీ రేటు పెంపు తర్వాత, రివర్స్ యెన్ క్యారీ ట్రేడ్ భయం ప్రారంభ ఉత్ప్రేరకంగా నిలవగా.. అమెరికాలో అత్యంత పేలవమైన జాబ్ డేటా మాంద్యం ఏర్పడుతుందనే భయాలను మరింతగా పెంచిందని అన్నారు. పాటు పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మార్కెట్లపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయని మీనా వెల్లడించారు. స్టాక్ మార్కెట్లు పడిపోవడంతో, దేశీయ ఇన్వెస్టర్ల సంపద రూ. 17 లక్షల కోట్లు హరించుకుపోయిందని ఎకనమిక్ టైమ్స్ రిపోర్టు చేసింది.

## నగరంలో సెప్టెంబర్ 7 నుంచి గణేష్ ఉత్సవాలు



హైదరాబాద్ ఆగస్టు 7 సామూహిక గణేశ ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబవుతుందని అందులో భాగంగా ఈరోజు హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెక్రటరీ శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీన గణేష్ నిమజ్జనంతో ముగుస్తాయని... అందుకుగాను పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. భాగ్యనగర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది ఏంటంటే ఈ ఉత్సవాలు ఏ విధంగా జరుగుతున్నాయని తెలుసుకోవడానికి, ఈ ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకొని దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజం సామూహికమైనటువంటి ఉత్సవాలను నిర్వహించుకుంటూ ఉంది కాబట్టి ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతోటి ప్రదేశం సదర్వం సంస్కృతి పరిరక్షించుకోవాలనేటువంటి ఒక లక్ష్యంతోటి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం లోపట ప్రతి గణేష్ మండపముని యొక్క భాగస్వామ్యాన్ని తీసుకొని ముందుకు పోతుంది అదేవిధంగా ప్రభుత్వం కూడా అన్ని విభాగాలు సమన్వయపర్చడానికి ఈపాటికి పనులు సమావేశాలు ప్రారంభమైన అన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అన్ని ప్రభుత్వ విభాగాలను కూడా సమన్వయపరచుకుంటూ మా సూచనలు సలహాలు ప్రభుత్వం ముందు పెడుతూ గతంలో ఉన్నటువంటి అనుభవాలను ప్రభుత్వం ఈ సంవత్సరం అధిక బడ్జెట్ను కూడా కేటాయించి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం లోపట ప్రభుత్వాన్ని కూడా పూర్తి సహకారం ఉంటుందని మేము ఆశిస్తున్నాం ప్రభుత్వం కూడా ఆ రకమైన సిద్ధం కావాలని కోరుకుంటున్నామని అన్నారు.

## మహిళల భద్రతయే..మా మొదటి ప్రాధాన్యత..

### విద్యార్థినిలు భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదు చేయండి..! ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల ఆగస్టు 7 (న్యూస్ పల్స్)సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు, మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, మహిళ భద్రతయే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత అని,విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులని చైతన్య పరచాలనే ఉద్దేశంతో సిరిసిల్ల పట్టణంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో విద్యార్థులకు మహిళ రక్షణ, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్ పోక్సో, సైబర్ క్రైమ్స్, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీలు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని,మైనర్ బాలికల పై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ వారిని సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల సోషల్ మీడియా ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్ కు దూరంగా ఉండాలని, ప్రస్తుతం మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు, సోషల్ మీడియా వేధింపులు ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని,విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణ పట్టుదల ఓపికతో కష్టపడినప్పుడు మంచి విజయాలు సాధిస్తారన్నారు. చదువుకునే యుక్త వయస్సు లో యువతులు ప్రలోభాలు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని జీవితంలో ప్రతి స్టేజ్ ముఖ్యమే అని ఈరోజు మీరందరూ ఇక్కడ సంతోషంగా ఉన్నారు అంటే మీ తల్లిదండ్రులు ఏదో రకంగా కష్టపడి పని చేసి మిమ్మల్ని ఇక్కడికి పంపించడం జరిగిందని ఎప్పుడు మర్చిపోకూడదని తల్లిదండ్రులను అర్థం చేసుకొని గౌరవిస్తూ వారి కళలను నెరవేస్తూ ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్, సిఐ కృష్ణ,షీ టీం ఏ. ఎస్ఐ ప్రమిల, షీ టీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతన్నలే చేనేత ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్లు

### జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

కరీంనగర్ ఆగస్టు 7 (న్యూస్ పల్స్) ప్రజావాణి కార్యక్రమంలో చేనేత స్టాల్ ను ఏర్పాటుకు అవకాశం కల్పిస్తా.ఓలంపింగ్ వరకు చేరిన మన చేనేత వస్త్రాలు. 2021-22 సంవత్సరానికి గాను 16.49 లక్షల పావల వడ్డీ చెక్కు పంపిణీనేత కార్మికుల కష్టంతో వెలువడే ఉత్పులను ప్రచారం చేయడానికి మనకన్నా పెద్ద బ్రాండ్ అంబాసిడర్లు ఉండరు కాబట్టి చేనేత వస్త్రాల ప్రచారానికి చేనేత కార్మికులే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మొదటగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, చేనేత కార్మికుల కష్టంతో వెలువడే ప్రతి ఉత్పాదనకు వారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని, ఆ దిశగా వారిద్వారా ఉత్పత్తి కాబడే వస్త్రాలను వారే దరిస్తూ వాటి ద్వారా సమకూరే సౌకర్యాలను గురించి వారే ప్రచారం చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో చేనేత స్టాల్ ను ఏర్పాటుకు నేత కార్మికులు సుముకంగా ఉన్నట్లయితే స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. నేత కార్మికుల ద్వారా ఉత్పత్తి కాగా మిగిలిన వాటితో చిన్న చిన్న బ్యాడ్జీల వంటి వాటిని కూడా ఉత్పత్తి చేసి వాటిని రాష్ట్ర మరియు జాతీయ ఫార్మేషన్ డే కార్యక్రమంలో వినియోగించేలా నేత కార్మికులు కృషి చేయాలని తెలిపారు. నేత కార్మికులు ఉత్పత్తి చేసే వాటికి ప్రభుత్వం పర్చేస్ ఆర్డర్ ఇస్తుందనే దిశగా ఎదురుచూడకుండా ప్రస్తుత మార్కెట్ కు అనుగునంగా ఉత్పత్తులు చేస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని సూచించారు. సంక్షేమ పథకం క్రింద ఉండే వసతి గృహాలకు అవసరమయ్యే దరి, బెడ్ షీట్ లు, కర్టన్ లు, డోర్ మ్యాట్ మొదలగు వాటిని కొనుగోలు చేయడానికి పర్చేసింగ్ కమిటీ సభ్యులుగా స్థానికంగా మనమే ఉంటాం కాబట్టి సాధ్యమైనంత వరకు సొసైటీల ద్వారా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని, చేనేత ఉత్పాదనలకు మరింత డిమాండ్ పెరిగే కొత్త రంగులు వాడి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఓలంపిక్ వరకు మన చేనేత రంగం ద్వారా ఉత్పత్తి చేయబడే వస్తువులు వెలుతున్నాయని తెలిపారు. డిసిసి చైర్మన్ కోడూరు రవీందర్ మాట్లాడుతూ, అంతరించి పోతున్న కళగా చేనేత వృత్తి మారుతుందని, వ్యవసాయం తర్వాత అంత ప్రాచుర్యం పొందిన చేనేతరంగంపై యువకులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మగ్గాలు నడవడవకుండా పోవడానికి ముందే తగిన చర్యలపై పునరాలోచించాలని అన్నారు. సుమారు వంద కోట్ల టర్నోవర్ ఉందని, మరింత దృష్టి సారించి నట్లయితే ఇంకా అభివృద్ధి చెందవచ్చునని తెలిపారు. పద్మశాలిలతో పాటు ఇతర కులాల వారు మొగ్గుచూపుతున్న చేనేత వృత్తికి పునరుజ్జీవం పోసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని, పంట ఋణాన్ని ఏ విధంగా రైతులకు అందించడం జరుగుతుందో అదే విధంగా చేనేత కార్మికులకు అందేలా సహకారం అందిస్తానని తెలిపారు. యువత చేనేత రంగంపై దృష్టి సారించాలని, వ్యాపార కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు, నిర్వహణ మూలధనం కింద క్యాష్-క్రెడిట్ ల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. నగర మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ, భారతదేశంలో చేనేత కు ప్రత్యేక స్థానం ఉందని, చేనేత కార్మికుల అభివృద్ధి భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యల దిశగా కృషి చేయాలని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత చేనేత రంగాన్ని మరింత ప్రోత్సహించే కార్యక్రమాలు వచ్చాయని, అదే విధంగా పోటీ ప్రపంచంతో పోటీ పడేలా నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో చివరగా వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, చేనేత కార్మికులను సత్కరించారు. అనంతరం పావలా వడ్డీ పథకం 2021-22 సంవత్సరానికి గాను 20 సంఘాల కు రూపాయలు 16 లక్షల 19 వేల 011 ల చెక్కును అందజేసి చేనేత స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏడి హ్యాండ్ లూమ్ చరణ్, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ సువార్తా, సంక్షేమ అధికారి సరస్వతి, బిసి వెల్ఫేర్ అధికారి అనీల్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు.

## కోల్‌కతాపై బంగ్లాదేశ్ అశాంతి ప్రభావం.. 15 రోజులుగా వ్యాపారాలు బంద్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాపై బంగ్లాదేశ్ అశాంతి ప్రభావం పడింది. 15 రోజులుగా వ్యాపారాలు బంద్ అయ్యాయి. దీంతో కోల్‌కతాలోని సుమారు 500 మంది వ్యాపారులు నష్టాలను ఎదుర్కొంటున్నారు. సాధారణంగా కోల్‌కతాకు వచ్చే చాలా మంది బంగ్లాదేశీయులు నగరంలోని మార్క్విస్ స్ట్రీట్, కైడ్ స్ట్రీట్, ఎస్ప్లానేడ్, న్యూమార్కెట్ ప్రాంతాల్లో నివసిస్తుంటారు. దీంతో ఈ ప్రాంతాల్లోని వ్యాపారులు బంగ్లాదేశ్ పౌరులపై పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నారు. విదేశీ కరెన్సీ మార్పిడి కేంద్రాలు, ట్రావెల్ ఏజెన్సీలు, వీసా సహాయ కేంద్రాలు, బస్సు, రైలు, విమాన టిక్కెట్ బుకింగ్ ఏజెన్సీలు, హోటళ్ళు, రెస్టారెంట్లతోపాటు చిన్న, పెద్ద వ్యాపారాలు ఈ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పర్యాటకులే కాకుండా వైద్యం కోసం కూడా బంగ్లాదేశ్ నుంచి అనేక మంది ప్రజలు కోల్‌కతాకు వస్తుంటారు. కాగా, ఉద్యోగాల్లో ప్రత్యేక కోటాపై బంగ్లాదేశ్‌లో నిరసనలు ఉధృతమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధాని షేక్ హసీనా సోమవారం బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్‌కు చేరుకున్నారు. దీంతో ఆ దేశంలో ప్రభుత్వం కూలి రాజకీయ అనిశ్చితి నెలకొన్నది. ఈ పరిస్థితుల్లో ఆ దేశంలో సైన్యం పెత్తనం చెలాయిస్తోంది. మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో కోల్‌కతాకు బంగ్లాదేశ్ సందర్శకుల రాక నిలిచిపోయింది. దీంతో వారిపై ఆధారపడిన పలు వ్యాపారాలు ప్రభావితమయ్యాయి. గత 15 రోజులుగా వ్యాపారం క్షీణించింది. షేక్ హసీనా పరార్ నేపథ్యంలో సోమవారం నుంచి కోల్‌కతా వ్యాపారవేత్తలు భారీ నష్టాలను చవిచూస్తున్నారు. కాగా, కోల్‌కతాలోని విదేశీ కరెన్సీ మార్పిడి కేంద్రాలు, ట్రావెల్ ఏజెన్సీల పరిస్థితి దారుణంగా ఉంది. అలాగే బంగ్లాదేశీయులపై పూర్తిగా ఆధారపడిన కోల్‌కతాలోని హోటళ్లు, రెస్టారెంట్లతోపాటు ముకుందాపూర్‌లోని అనేక ఆసుపత్రులు కూడా రోగులు లేక బోసిపోయాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి వస్తే తప్ప తమ వ్యాపారాలు కొనసాగవని వ్యాపారులు వాపోతున్నారు.

## తెలంగాణలో రేవంత్ రెడ్డి కుటుంబ పాలన నడుస్తోంది.. ఆ ముగ్గురు సోదరులపై బాల్క సుమన్ ఫైర్

హైదరాబాద్ : తెలంగాణ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి కుటుంబ పాలన నడుస్తోంది అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డిలను రాష్ట్రం మీదికి వదిలేసిండు అని సుమన్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై కుటుంబ పాలన అని రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విమర్శలు చేశారు. ఇవాళ రేవంత్ రెడ్డి తన అన్నదమ్ముళ్లతో పాటు ఇతర కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్రం మీదికి వదిలేసిండు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఒక దుర్మార్గమైన సంస్కృతికి తెరలేపిండు. ఆయన అన్నదమ్ముళ్లకు ఏమైన పదవులు ఉన్నాయా..? ప్రజాప్రతినిధులా..? అధికారిక హోదా ఏమైనా ఉందా..? అలాంటివి కూడా ఏం లేవు. కానీ అసెంబ్లీ కమిటీ హాల్‌లో స్పీకర్ అధ్యక్షతన జరిగిన వికారాబాద్ జిల్లా అభివృద్ధి సమీక్షకు సంబంధించిన అధికారిక సమావేశంలో రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి వేదికపై కూర్చున్నాడు. ఇదే తిరుపతి రెడ్డికి ఏ అధికారిక హోదా లేకున్నా కొడంగల్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వేదికపై కూర్చున్నాడు. అన్న అధికారాన్ని అడ్డం పెట్టుకుని జడ్పీటీసీలు, ఎంపీటీసీలను పక్కనపెట్టి ఆయన కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశాడు అని బాల్క సుమన్ పేర్కొన్నారు. మరో సోదరుడు కొండల్ రెడ్డి ఏకంగా ఓ బృందాన్ని తీసుకొని ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిండు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని పక్క సీట్లో కూర్చోబెట్టి.. కొండల్ రెడ్డి మధ్య సీట్లో కూర్చున్నాడు. ఏ హోదాలో కొండల్ రెడ్డి ఆస్ట్రేలియాకు బృందాన్ని తీసుకొని వెళ్లిండు. వందలాది కార్ల కాన్వాయ్‌తో కామారెడ్డి, కొడంగల్, షాద్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో 2+2 గన్‌మెన్ సెక్యూరిటీతో తిరుగుతున్నాడు. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసులు ఎస్కార్ట్ వాహనాలను సమకూరుస్తున్నారు. ఒక ముఖ్యమంత్రి మాదిరిగా వందలాది కార్ల కాన్వాయ్‌తో కొండల్ రెడ్డి పర్యటిస్తున్నాడు అని బాల్క సుమన్ తెలిపారు. ముఖ్యమంత్రి మరో సోదరుడు జగదీశ్వర్ రెడ్డి.. స్వచ్ఛ బయో అనే ఓ కంపెనీతో వెయ్యి కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒక ఒప్పందం చేసుకుంది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎంవో అధికారికంగా ట్వీట్ చేస్తూ వెల్లడించింది. ఈ కంపెనీ భాగస్వామి ఎవరంటే సీఎం సోదరుడు జగదీశ్వర్ రెడ్డిది. ఈ కంపెనీ 15 రోజుల కిందట పుట్టింది. 15 రోజుల కింద పుట్టిన ఈ కంపెనీ తెలంగాణలో వెయ్యి కోట్ల పెట్టుబడులు ఎలా పెడుతుంది..? ఇక్కడ ఒప్పందం జరిగితే మీడియా ప్రశ్నించే అవకాశం ఉందని చెప్పి అమెరికా వేదికగా ఒప్పందం చేసుకున్నారు. 500 మందికి ఉద్యోగాలు కల్పించి, త బాల్క సుమన్. గడిచిన రెండు మూడు నెలల్లో రేవంత్ రెడ్డి కుటుంబం కొత్తగా ఐదారు కంపెనీలు తెరిచింది. సీఎం సోదరులే ఈ కంపెనీల్లో డైరెక్టర్లు. అర్బన్ ఫ్రీజం ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పీ.. ఈ కంపెనీలో మేజర్ పార్ట్‌నర్ తిరుపతి రెడ్డి అనుముల, స్వచ్ఛ బయో గ్రీన్ కంపెనీలో మేజర్ పార్ట్‌నర్ జగదీశ్వర్ రెడ్డి అనుముల, ఆర్నెన్ ప్రాపర్టీస్‌లో మేజర్ పార్ట్‌నర్స్ కృష్ణారెడ్డి అనుముల, తిరుపతిరెడ్డి అనుముల, ఆర్నెన్ కన్‌స్ట్రక్షన్స్‌లో కృష్ణారెడ్డి అనుముల, తిరుపతి రెడ్డి అనుముల మేజర్ పార్ట్‌నర్స్‌గా ఉన్నారు.

# ఇక సచివాలయాల్లోనే ఇసుక బుకింగ్

కాకినాడ, ఆగస్టు 7 ఉచిత ఇసుక పథకంలో క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని తొలగించేందుకు ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. ఉచిత ఇసుకను సచివాలయాల్లో బుక్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని హెచ్‌టి తెలుగు చేసిన సూచనల్ని ఏపీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. ఉచిత ఇసుక పథకం అమలులో సూచించిన పరిష్కారాలను అమలు చేసేందుకు గనుల శాఖ మొగ్గు చూపింది. ఇసుక రీచ్‌లలో సామాన్యులకు ఇసుక కొనే పరిస్థితులు లేకపోవడం, క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్ని సవివరంగా వివరిస్తూ వెలువరించిన కథనాలకు సిఎంఓ స్పందించింది. ఏపీలో నిర్మాణరంగానికి గుదిబండగా మారిన ఇసుక లభ్యతలో కీలక మార్పులు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇసుకను ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. మొదట వచ్చిన మొదట ప్రాతిపదికన సీనరేజీ చార్జీలు చెల్లించి ఇసుక తీసుకెళ్లడానికి అనుమతించింది. అయితే విధానంలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం దక్కడం లేదు. ప్రజలకు సొంతంగా ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుకను తరలించే అవకాశం లేకపోవడంతో దళారుల్ని ఆశ్రయించాల్సి వస్తోంది. ఇక రీచ్‌లను స్థానిక నాయకులు గుప్పెట్లో పెట్టుకుని కావాల్సిన వారికి మాత్రమే లోడింగ్ చేస్తున్నారు. వెరసి ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం రాకపోగా.. చెడ్డ పేరు మాత్రం తప్పడం లేదు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం వదులుకున్నా దళారులకు మాత్రం కాసులు కురిపిస్తోంది. ఈ అంశాలను పలుమార్లు హెచ్ టి తెలుగు కథనాలు ఇచ్చింది. ఏపీ సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో మైనింగ్ శాఖపై సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయాల్లో ఇసుక బుకింగ్ సదుపాయం కల్పించాలని, వినియోగదారుడు అక్కడే డబ్బులు చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రీచ్ నుంచి ఇంటికి ఇసుక తీసుకెళ్లడానికి రవాణా ఛార్జీలు కూడా సచివాలయాల్లోనే చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని ఇందుకు జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇసుక సామాన్యుడి హక్కు అని, గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇసుక కావాల్సిన వినియోగదారులు తమ ప్రాంతంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకునే విధానం తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో గనుల శాఖ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ఇసుక ప్రకృతి ప్రసాదించిన సహజ వనరు అని, అది సామాన్యుడి హక్కు అని, దాన్ని ఎవరికి వారు ఇష్టానుసారం దోచుకోవడాన్ని తమ ప్రభుత్వం సహించదన్నారు. సామాన్యులందరికీ ఇసుక ఉచితంగా లభించేలా పూర్తి పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇసుక కావాల్సిన వినియోగదారులు ఇకపైన తనకు ఎంత ఇసుక కావాలో తమ ప్రాంతంలోని సచివాలయంలోనే బుకింగ్ చేసుకునే విధానం తీసుకొస్తున్నామని, ఇసుక రీచ్ నుంచి తన ఇంటికి ఇసుక తీసుకెళ్లడానికి రవాణ ఛార్జీలు కూడా సచివాలయంలోనే చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రీచ్ నుంచి ట్రక్కులో ఇసుక వినియోగదారుడి ఇంటికి చేరిన తరువాత, వినియోగ దారుడు తనకు ఇసుక చేరిందని చెప్పిన తరువాతే ఆ రవాణ ఖర్చులు ఆ ట్రక్కు యజమానికి రిలీజ్ చేసేలా పద్ధతి తీసుకొస్తామన్నారు. ఇసుక తీసుకెళ్లడానికి ఉపయోగించే ట్రక్కులన్ని కూడా ప్రీపెయిడ్ టాక్సీల తరహాలో ఊబరైజేషన్ చేస్తామని చెప్పారు. రేట్లు కూడా స్టండర్డైజేషన్ చేస్తామన్నారు పేదలకు, సామాన్యులకు చెందాల్సిన ఇసుక పక్కదారి పట్టించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇసుకలో ఉదాసీనంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఆయన అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలు యథేచ్ఛగా జరిగాయని చివరకు సుప్రీం కోర్టుకు చెప్పినా సరే భయపడని స్థితికి వచ్చారన్నారు. తప్పు చేసినవాళ్లు ఎవరూ కూడా తప్పించుకోలేరని, టెక్నాలజీ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేస్తే ఎవ్వరూ తప్పించుకోలేరని సీఎం చెప్పారు. అధికారులు కూడా సుప్రీం కోర్టు అడిగిన దానికి ఎలాంటి దాపరికాలు లేకుండా నిష్పక్షపాతంగా నిజాలు తెలియజేయాలని సూచించారు. ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తామన్నారు. ఖనిజ సంపద ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరు అని అందులో అక్రమాలకు తావు లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.

## తమిళ రాజకీయాల్లోకి రోజా...

తిరుపతి, ఆగస్టు 7, ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్న మాజీ మంత్రి రోజా? తమిళ రాజకీయాల్లోకి ప్రవేశిస్తారని ఊహాగానాలు ఊపందుకున్నాయి. వైసీపీలో కీలకంగా పని చేసిన రోజా? చిత్తూరు జిల్లా నగరి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఓ సారి మంత్రిగా పనిచేశారు. ఇక తన వాగ్ధాటితో సంచలన విమర్శలు చేస్తూ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వానికి ప్రధాన టార్గెట్‌గా మారిన రోజా? స్వపక్షంలోనూ తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ నగరి నుంచి రాజకీయాలు చేయడం అంత ఈజీ కాదన్న ఆలోచనతో ఆమె తన భర్త సెల్వమణి సొంత రాష్ట్రమైన తమిళనాడు పాలిటిక్స్‌పై ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నగరి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రోజా? మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న ఆశ పడ్డారు. కానీ, కూటమి హవాలో ఘోర పరాజయాన్ని చవిచూశారు. ఊహకందని విధంగా తన పరాజయంతో నిరుత్సాహానికి గురైన రోజా? రెండు నెలలుగా నియోజకవర్గంలో కనిపించడం లేదు. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎక్కువగా తమిళనాడులోని గుళ్ళు గోపురాలు తిరుగుతున్న రోజా? ఎక్కువ సమయం చెన్నైలోనే గడుపుతున్నట్లు చెబుతున్నారు. ఈ సమయంలోనే ఆమెకు తమిళనాడు రాజకీయాలపై ఆసక్తి పెరిగినట్లు ప్రచారం జరుగుతోంది. సినీ నటిగా రోజాకు తమిళనాడులో మంచి క్రేజ్ ఉంది. ఆ రాష్ట్రంలో రాజకీయాలు, సినీ రంగాన్ని వేరు చేసి చూడలేని పరిస్థితి ఉంటుంది. దీంతో తన సినీ గ్లామర్‌తో తమిళనాడులో రాణిస్తానని ఊహిస్తున్నారట రోజా. తన భర్త సెల్వమణి తమిళనాడుకే చెందిన వారు కావడం, తనకు తమిళ్ బాగా వచ్చి ఉండటంతో అరవ రాజకీయాల్లో ప్రవేశిస్తే ఎలా ఉంటుందనే విషయమై సన్నిహితులతో చర్చిస్తున్నట్లు చెబుతున్నారు. పుట్టింట రాజకీయాలు చూసిన రోజా? ఇప్పుడు మెట్టినిల్లులో రాజకీయ భవితవ్యం తేల్చుకోడానికి సిద్ధమవుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఏ పార్టీలో చేరాలనే విషయమై ఆమె ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదంటున్నారు. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే అధికారంలో ఉంది. మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత ప్రతిపక్ష ఏఐడీఎంకే అంతర్గతంగా తీవ్ర సంక్షోభంలో ఉంది. ఇక స్టార్ హీరో విజయ్ కొత్తగా పార్టీ పెట్టబోతున్నాడు. ఈ నేపథ్యంలో ఆమె ఈ మూడు పార్టీల్లో ఏ పార్టీలో చేరితే బాగుంటుంది? వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాదరణ ఎవరికి ఉంటుంది? అనే విషయాలపై రోజా ఆరా తీస్తున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో హీరో విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కజగంలో రోజా చేరతారనే ప్రచారం ఇంకోవైపు జరుగుతోంది. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉండటం? కొత్త పార్టీకి నాయకత్వం అవసరమనే ఆలోచన కూడా తమిళ వెట్రి కజగం పార్టీపై రోజా ఆసక్తికి కారణమంటున్నారు. దీంతో హీరో విజయ్ పార్టీలో రోజా చేరే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. విజయ్ పార్టీలో క్రియాశీలక పదవి తీసుకొని, ఏదైనా ఒక నియోజకవర్గం నుంచి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రోజా పోటీ చేస్తారని అంటున్నారు. రోజా తమిళ రాజకీయాల వైపు మళ్లడానికి నగరి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు ప్రధాన కారణంగా చెబుతున్నారు. గత రెండేళ్లుగా నగరి నియోజకవర్గంలో ఆమె అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నారు. సొంత పార్టీ నేతలే తిరుగుబాటు చేయడం కాకుండా, ఆమెను ఓడిస్తామని ప్రతిజ్ఞ చేసి మరీ అన్నంత పనీ చేశారు. రోజా ఓటమి తర్వాత కూడా కొందరి నేతలు ఆగ్రహం చల్లార లేదంటున్నారు. భవిష్యత్‌లోనూ రోజాకు అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయంటున్నారు. ఇదే సమయంలో రోజా సైతం నగరి పార్టీ కేడర్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. అంతా కలిసి తనను మోసం చేశారన్న ఆగ్రహం? ఆవేదన రోజాలో కనిపిస్తున్నాయంటున్నారు. దీంతో నగరిలో ఉన్న ఆ కాస్త నేతలు కూడా ఇకపై రోజాకు సహకరిస్తారన్న నమ్మకం కలగడం లేదంటున్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో నగరి పార్టీ టికెట్ దక్కుతుందన్న నమ్మకం లేకపోవడంతోనే రోజా ఏపీ రాజకీయాలకు గుడ్‌బై చెప్పాలనే నిర్ణయం తీసుకునేలా చేస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది. నగరి నుంచి పూర్తిగా చెన్నైకు మకాం మార్చి తమిళ రాజకీయాలపై దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడున్న స్థితిలో ఏపీని వదిలి ఒక కొత్త చోటుకు వెళితేనే తన పొలిటికల్ కెరీర్ బాగుంటుందని ఆమె భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఫ్రెష్ ఇన్నింగ్స్ మొదలు పెట్టడానికి తమిళనాడు సరైన ఎంపికగా రోజా నిర్ణయించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.



## సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా అడుగులు

విశాఖపట్టణం, ఆగస్టు 7 ఉమ్మడి విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఏపీ సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఉత్తరాంధ్రలో బలమైన నాయకుడైన బొత్స సత్యనారాయణ వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగడంతో.. ఆయనను ఓడించాలనే పట్టుదలతో కూటమి పావులు కదుపుతోంది. ఉమ్మడి విశాఖలో వైసీపీకి మొత్తం 586 ఓట్లు ఉన్నాయి. దీంతో ఆ పార్టీ నేతలు గెలుపు ధీమాతో ఉన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వైసీపీ నేతలతో బొత్స రహస్యంగా భేటీ అయినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో టీడీపీకి మాత్రం 237 ఓట్లే ఉన్నాయి. మరో 200 ఓట్లను రాబట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు కూటమి నేతలు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఇంట్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జనసేన, బీజేపీ నేతలు సమావేశమయ్యారు. అరకు, పాడేరు నియోజకవర్గాల నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీల చేరికలే టార్గెట్ గా మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. టీడీపీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గండి బాబ్జి, పీల గోవిందు, కోరాడ రాజబాబు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు మరో ఆరుగురి పేర్లను పల్లా శ్రీనివాస్.. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు అభ్యర్థి ఎంపికపై నేతలు కసరత్తు ప్రారంభించారు. అనకాపల్లిలో సీఎం రమేశ్ ఇంట్లో గ్రామీణ ప్రాంత నేతలంతా సమావేశం అయ్యారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండి బాబ్జీ, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ టీడీపీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు సిద్ధం అయ్యారు. మాడుగుల నుంచి టీడీపీ ఇంచార్జి విజయ్ కమార్ తనకు అవకాశం ఇవ్వాలని కోరినా.. గండి బాబ్జీ, పీలా గోవింద్ ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అనకాపల్లి స్థానంలో జనసేన నేత కొణతాల రామకృష్ణ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తన సీటును త్యాగం చేశారు పీలా గోవింద్. అలాగే జనసేన నుంచి వంశీ కృష్ణ దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో గండి బాబ్జీ సైతం తన సీటును త్యాగం చేశారు. వీరిద్దరి వైపే అధిష్టానం మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది. గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఇంట్లో ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, విశాఖ, అనకాపల్లి, అరకు పార్లమెంట్ కు సంబంధించిన నేతలు సైతం ఈ భేటీకి హాజరయ్యారు. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలను పార్టీలోకి ఆహ్వానించి ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలని టీడీపీ పట్టుదలగా ఉంది. కానీ అర్థికంగా బలమైన నేత.. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీల గోవిందుని అభ్యర్థిగా ప్రకటించేందుకు అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. తమవాళ్లను కాపుడుకునే పనిలో వైసీపీ నేతలు బిజీ అయ్యారు. అదే సమయంలో సాధ్యమైనంత ఎక్కువ మందిని చేర్చుకునేందుకు కూటమి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. కౌన్సిల్ ఏర్పడిన దగ్గరి నుంచి ఇప్పటివరకు మూడుసార్లు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగ్గా.. ఒక్కసారి కూడా ఒక్క స్థానంలో కూడా టీడీపీ కార్పొరేటర్లు గెలవలేదు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో విజయం సాధిస్తే స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో సునాయాసంగా గెలవొచ్చని చూస్తున్నాయి ఇరు పార్టీలు. జీవీఎంసీ వైసీపీ కార్పొరేటర్లతో వైవీ సుబ్బారెడ్డి భేటీ అయ్యారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైసీపీ అధినేత జగన్ భేటీ కాబోతున్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయబోతున్నారు జగన్. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలను అటు కూటమి సర్కార్, ఇటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. రేపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 10 స్థానాలకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో కనీసం 5 స్థానాలైనా కైవసం చూసుకోవాలని వైసీపీ చూస్తుంటే.. 10కి 10 స్థానాలను కైవసం చేసుకోవాలని కూటమి సర్కార్ పట్టుదలగా ఉంది. కౌన్సిల్ ఏర్పడి ఇప్పటివరకు మూడుసార్లు స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరిగినప్పటికీ.. ఇప్పటివరకు కూడా ఒక్క స్టాండింగ్ కమిటీ మెంబర్ కూడా కూటమి ప్రభుత్వానికి రాలేదు. ఈ నేపథ్యంలో ఈసారి 10కి 10 స్థానాలు కైవసం చేసుకోవాలని చూస్తోంది.

## రూపాయి...రూపాయి పోగేసి... సినిమా తీసింది

ఒంగోలు, ఆగస్టు 7,సినిమా అనగానే ప్రస్తుతం అందరికీ హీరో హీరోయిన్లు,.. పెద్దపెద్ద నటులు గుర్తొస్తారు. ఒకప్పుడు నటీనటుల ఆధారంగానే సినిమాలు హిట్ అయ్యేవి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. కథ ఆధారంగా సినిమాలు చూస్తున్నారు. సినిమా తీసే దర్శకుడు, ప్రొడ్యూసర్‌ను చూసి థియేటర్స్‌కు వెళ్తున్నారు. ఇక నేటి తరంలో డైరెక్టర్లు అంటే కాగ్ అశ్విన్, రాజమౌళి, శంకర్ తదితరులు గుర్తొస్తారు. ఇన నిర్మాత అనగానే దిల్ రాజు, అల్లు అరవింద్, అశ్వినీదత్ లాంటివారు గుర్తొస్తారు. ఏటా వందల సినిమాలు విడుదలవుతాయి. కానీ, కొన్నే థియేటర్లకు వస్తాయి. అందులో కొన్నే హిట్ అవుతాయి. ఇక చిన్న సినిమాలకూ నిర్మాతలు ఉంటారు. కానీ వారిని ఎవరూ గుర్తించరు. సినిమాపై పిచ్చితో చాలా మంది ఇండస్ట్రీకి వస్తే.. కొందరు వ్యాపార ధోరణితో సినిమాలు తీస్తారు. తాజాగా ఓ మహిళ సినిమాపై పిచ్చితో 20 ఏళ్లు రూపాయి రూపాయి పోగేసి సినిమా తీసింది. త్వరలో ఆ సినిమా విడుదల కాబోతోంది. మరి ఆ మహిళ ఎవరు ఆమెకు సినిమాపై పిచ్చి ఎందుకు, సినిమా తీయడానికి ఆమె పడిన కష్టాలు ఎంటో తెలుసుకుందాం. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కనిగిరి సమీపంలోని ప్రధాని కట్టకు చెందిన వెంకట నర్సమ్మకు సినిమాలు అంటే పిచ్చి. ఆమె చిన్నప్పటి నుంచే ఇంట్లో రెండ రూపాయలు అడుక్కుని స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్లేది. వీరబ్రహ్మేంద్రస్వామి సినిమా చూస్తున్న సమయంలో ఆమెకు సినిమాపై మరింత ఇష్టం పెరిగింది. 14 ఏళ్ల వయసులో ఆమెకు పెళ్లయింది. పెళ్లి తర్వాత కూడా వెకటనర్సమ్మ సినిమాలపై ఆసక్తి తగ్గలేదు. భర్తతో కలిసి సినిమాలకు వెళ్లేది. ఈ క్రమంలో ఆమెకు సినిమా తీయాలన్న ఆసక్తి పెరిగింది. అయితే దీనికి బాగా డబ్బులు కావాలని తెలుసుకుంది. వెంకటనర్సమ్మ భర్త రైతు, ఆయన సంపాదన సినిమా తీయడానికి చాలదని గుర్తించిన ఆమె కూలీ పనులు చేయడం మొదలు పెట్టింది. ఇలా 20 ఏళ్లుగా భర్తతోపాటు తానూ పనిచేస్తూ వస్తోంది. సంపాదనలో కొంత మొత్తం సినిమా తీయడానికి దాచిపెడుతూ వచ్చింది. ఈ క్రమంలో పిల్లలు పెరిగి పెద్దయ్యారు. ఓ రోజు తన సినిమా తీయాలన్న కోరికను భర్త, పిల్లలకు చెప్పింది. దీంతో వారు సినిమాకు బాగా డబ్బులు కావాలని చెప్పారు. దీంతో ఆమె 20 ఏళ్లుగా దాచిన డబ్బులు తెచ్చి చూపింది. అందులో 29 లక్షల రూపాయలు ఉన్నాయి. అయినా వెంకటనర్సమ్మ సినిమా పిచ్చి తగ్గించాలని వారు.. అవి సరిపోవని చెప్పారు. సినిమాకు ఇంకా డబ్బులు కావాలని చెప్పడంతో వెంకటనర్సమ్మ తన కోరిక తీర్చుకోవడానికి మరింత సంపాదనపై దృష్టి పెట్టింది. కూలీ పనులతోపాటు చెరుకు రసం అమ్మింది. టిఫిన్ బండి పెట్టింది. కోవిడ్ సమయంలో రాగి జావా సెంటర్ ప్రారంభించింది. ఎన్ని పనులు చేసినా ఆమె లక్ష్యం మాత్రం సినిమా తీయడమే. అందుకే ఆమె మరిన్ని డబ్బులు సంపాదించడం కోసం ఈ పనులన్నీ చేసింది. ఈ క్రమంలో తన సినిమా తీయాలన్న కోరిక మరింత బలపడడంతో మరోమారు తన పెద్దకొడుక్కు చెప్పింది. దీంతో ఆయన సినిమా పిచ్చి తగ్గదా అని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు.

## కడపలో బయటకు వస్తున్న రియల్ అక్రమాలు...

కడప, ఆగస్టు 7,: కడప జిల్లాల్లో వైసీపీ నేతల రియల్ అక్రమాలకు సామాన్యులు తీవ్రంగా నష్టపోయారు. అనుమతులు లేకుండా అడ్డగోలుగా లే అవుట్లు వేసి మౌలిక వసతులు కూడా కల్పించడంతో పలువురు ప్లాట్లు కొనుగోలు చేశారు. కోట్లాది రూపాయలు సమర్పించుకున్నారు. అయితే ఇప్పుడు ఆ అక్రమార్కులు ప్రతి లేఅవుట్లో ప్రభుత్వ భూమిని కూడా కలిపేసుకుని వ్యాపారం చేశారని కమిటీ తనిఖీల్లో బయటపడుతోంది. దాంతో విచారణకు వచ్చిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఆయా లేఔట్లలో ప్లాట్లు కొన్న అమాయకులకు న్యాయం జరుగుతుందా? అన్న భయాందోళనలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఐదేళ్ల జగన్ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి జాబితా కంటే బాధితుల లిస్టే పెద్దగా కనిపిస్తుంది. కడప జిల్లాలో కొందరు వైసీపీ నేతలు రియల్టర్ల అవతారమెత్తి నిబంధనలకు వ్యతిరేకంగా లేఅవుట్లు వేసి స్థలాలను మధ్యతరగతి, పేదలకు కట్టబెట్టి కోట్లు దండుకున్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరిపి జిల్లాలో వైసీపీ వారు వేసిన లేఅవుట్లలో అత్యధిక శాతం నిబంధనలు పాటించలేదని తేల్చింది. అని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్థలాలని తెలియక కొనుగోలు చేసిన సామాన్యులు, మధ్యతరగతి జనం ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. కడప జిల్లాలో కడప కార్పొరేషన్ సహా అన్ని మున్సిపాలిటీల్లో వైసీపీ పాలకవర్గాలే ఉన్నాయి. కడప అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ చైర్మన్‌గా కూడా వైసీపీ నియమించిన వ్యక్తే ఉండేవారు. ఇక కడప మేయర్ సురేశ్ బాబు వైసీపీ జిల్లా అధ్యక్షుడు కూడా కార్పొరేషన్ పరిధిలో ఆయన పాలకవర్గంలోని కొందరు కార్పొరేటర్లు అడ్డగోలుగా అనుమతి లేని లేఅవుట్లు వేశారు. అధికారంలో ఉన్నాం. మళ్లీ గెలవబోయేది మేమే.. మమ్మల్ని అడిగే ధైర్యం ఎవరికుంది అంటూ రూల్స్ బ్రేక్ చేసి లే అవుట్లు వేసి. జనాలకు అంటగట్టారు. వాటిని కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన పలువురు సామాన్యుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా తయారైందిగత ఐదేళ్లలో కడప నగరంలో పెద్దపెద్ద వెంచర్లు వెలిశాయి. అనుమతులు లేని వెంచర్లన్నిటీనీ అప్పట్లో డిప్యూటీ సీఎం హోదాలో అంజద్ బాషా, మేయరు సురేశ్ బాబులే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. పెద్దోళ్లే ఓపెన్ చేయడంతో అవన్నీ లీగల్‌గానే ఉంటాయని జనాలు కొనేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 300కు పైగా లేఅవుట్లు వున్నాయి. కడప నగరంలోనే 150 ఉన్నాయి. కడపలో అనుమతులు లేని లేఅవుట్లపై విచారణ జరిపించాలంటూ ఎమ్మెల్యే మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్, శ్రీనివాసరెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కమి టీ సభ్యులు విచారణకు వచ్చారు. టౌన్ ప్లానింగ్ ఆడిషనల్ డైరెక్టరు నాగసుందరి ఆధ్వర్యంలో బృందం విచారణ జరుపుతోంది. అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తోంది. దాంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందంటున్నారు. కడపలో పిర్యాదు వచ్చిన బుద్ధ టౌన్‌షిప్, భావన టౌన్‌షిప్, రామాంజనేయ పురంలోని వైసీపీ పార్టీ కార్యాలయ సమీపంలో ఉన్న అనుమతులు లేని లేఅవుట్లు, మినిస్టరు కాలనీ, దాని పక్కన ఉన్న పీస్ కాలనీ, చలమారెడ్డిపల్లె లేఅవుట్లను అధికార బృందం పరిశీలించింది. మినిస్టరు కాలనీ, పీస్ కాలనీ, బుద్ధ, భానవ టౌన్ షిప్‌లను నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నట్లు గుర్తించారని అంటున్నారు. బుద్ధ టౌన్‌షిప్‌లో తీసుకున్న అనుమతులకి చేపట్టిన నిర్మాణాలకు తేడా ఉండడం, భావన టౌన్‌షిప్‌లో కూడా భూముల్లో వ్యత్యాసాలు ఉండడం, మినిస్టరు కాలనీ, పీస్ కాలనీల్లో ఆక్రమణలను గుర్తించారంట. సదరు లేఔట్లలో ప్రభుత్వ భూములు, వాగులు వంకలు కూడా ఉన్నాయంట. వైసీపీ నేతల ఆక్రమణలు, అక్రమాలపై ఆశ్చర్యపోతున్న విచారణ బృందాలు సమగ్ర నివేదికలు సిద్దం చేసి పైకి పంపుతారంటున్నారు. జిల్లాలోని అన్ని లేఅవుట్లను పరిశీలించారు. అయితే కడప నగరంలో అనుమతి లేని లేఅవుట్లు అన్నింటిపై ఇప్పటికే కేసులు నమోదు చేశారట. వైసీపీ నేతల అక్రమాలను కూటమి సర్కారు నిగ్గు తేలుస్తుండటంతో అవి అక్రమ భూములని తెలియక కొనుగోలు చేసిన సామాన్యులు ఇప్పుడు బిక్కచచ్చిపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా వందల వేల మంది అప్పులు చేసి మరీ ఆ అక్రమ వెంచర్లలో స్దలాలు కొనుగోలు చేశారు. మరి సర్కారు వైసీపీ భూబకాసరులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో? అమాయకంగా స్థలాలు కొన్న సామాన్యులకు ఎలా న్యాయం చేస్తుందో చూడాలి.

## ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విషాదం..

### చున్నీతో ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య..

కడప,కడప జిల్లా వేంపల్లి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విషాదం జరిగింది. బాత్రూంలో వాటర్ లైన్ పైపుకు చున్నీతో ఉరి వేసుకుని ఇంటర్ సెకండియర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుర. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## విశాఖ బాజీ జంక్షన్ లో విద్యార్థుల పరస్పర దాడులు.

విశాఖపట్నంలో విద్యార్థులు రెచ్చి పోయారు. రెండు గ్రూపులుగా విడిపోయిన ఓ కాలేజీ స్టూడెంట్స్ బాజీ జంక్షన్ సమీపంలో పరస్పరం దాడి చేసుకున్నారు. ఒకరిపై ఒకరు పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. దీంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ఘటనపై పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడి చేసుకోవడంతో చాలా మంది గాయపడ్డారు. ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్ లోనే చిక్కుకుపోయారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలు విసు రుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో గందరగోళం, భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపు లోకి తెచ్చేందుకు పోలీసులు వెంట నే స్పందించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఘర్షణ వెనుక కారణాలు ఇంకా తెలియలేదు. పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రత్యర్థి వర్గం తమపైనే ముందు దాడి చేశారంటూ విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఏలూరు డీఎస్పీగా శ్రావణ్ కుమార్


ఏలూరు,ఏలూరు నగరంలో నూతన డిఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్ కుమార్ విజువల్ పోలీసింగ్ నిర్వహించారు. పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారి బంధువులకు ఫోన్ చేసి వారికి లైసెన్సులు తీసుకున్న తర్వాత మాత్రమే వాహనాలు ఇవ్వాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు ఎక్స్ట్రా ఫిటింగ్ లైట్లను అమరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ద్విచక్ర వాహనాలకు నంబర్లు ప్లేట్లు సరైనవి లేకుండా జరుగుతున్న వారితో నెంబర్ ప్లేట్లు తీయించి వారికి జరిమానాలు విధించారు.

# ఎంపీ శబరి కి ఘన సన్మానం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07–ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల యొక్క పార్లమెంట్ సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ ఆత్మీయ కార్యక్రమంలో ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి ని ఘనంగా సత్కరించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులతో పాల్గొని ఆంధ్ర అసోసియేషన్ వారి ఆతిథ్యాన్ని స్వీకరించడం సంతోషంగా ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఇదే స్పూర్తితో తెలుగు ఎంపీ లు ఐక్యంగా ఢిల్లీ కేంద్రంగా పార్లమెంట్ వేదిక ద్వారా రావాల్చిన నిధులు రాబట్టేందుకు కృషి చేద్దామని నంద్యాల ఎంపీ . బైరెడ్డి శబరి కోరారు. తెలుగు రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులను ఒకే వేదికపైకి తెచ్చి సన్మానం చేసిన ఆంధ్ర అసోసియేషన్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఆలయ భూములు బీడుగా మారాయి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07- ఆర్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో దాదాపు 70 ఎకరాల దేవుని మాన్యం భూములు బీడుగా మారుతు న్నాయని నల్లగట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామం లోని బీడుగా మారిన ఆలయ భూములను బుధవారం వారు పరిశీలించి మాట్లాడారు. గతంలో కౌలు డబ్బుల లెక్కలు చెప్పాలని దేవదాయ అధికారులను టిడిపి నాయకులు నిలదీశారనే నేపంతో ఈ సంవత్సరం కౌలు పాట నిర్వహించ కుండా వెనుతిరిగారని అన్నారు . ఖరీఫ్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా దేవాదాయశాఖ అధికారులు మాన్యం భూములకు కౌలు వేలంపాట నిర్వహించలేదన్నారు. జిల్లా అధికారులు స్పందించి మాన్యం భూములు కౌలుకు వేలం వేసి సాగులోకి తీసుకురావాలని కోరారు.

## సుబ్బరాయుడు హత్య కేసులో 11 ముద్దాయిలు అరెస్టు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07–మహానంది మండలం సీతారామపురం గ్రామంలో సుబ్బరాయుడు హత్య కేసులో 11 ముద్దాయిలను బుధవారం అరెస్టు చేసినట్టు డీఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆదేశాలమేరకు, నంద్యాల డిఎస్పీ . రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షణలో షేక్ ఇస్మాయిల్. ఇన్స్పెక్టర్. ట్రాఫిక్ పిఎస్ ఇన్ చార్జ్ నంద్యాల రూరల్ సర్కల్ ఎస్ఐ మల్లికార్జున, బండిఆత్మకూర్ ,నాగార్జునరెడ్డి. గోస్పాడు పోలీసు మరియు ఇతర ప్రత్యేక బృందాలుగా ఏర్పడి 3 తేదీ అర్ధరాత్రి 12.20 గంటల సమయం లో పసుపులేటి సుబ్బరాయుడుని చంపి నటువంటి టిడిపి పార్టీ అదే గ్రామానికి చెందినటువంటి బుడ్డా రెడ్డి శ్రీనివాస రెడ్డి వర్గానికి చెందినటువంటి 11 మంది ముద్దాయిలను హత్య కేసులో బుధవారం నంద్యాల–చాపిరేవుల రోడ్ లో అరెస్టు చేశామని తెలిపారు . హత్యకు ఉపయోగించినటువంటి మూడు కత్తులు, మూడు కట్టెలు, రెండు సెల్ ఫోన్‌లను, స్కోడా కంపెనీకి చెందిన కారు నంబర్ ఎపి 21ఎఎమ్3333 మరియు పార్చునర్ కంపెనీకి చెందిన కారు నంబర్ ఎపి 404251 లను, సీజ్ చేయడ మైనది. మిగతా ముద్దాయిలను అదుపు లోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలు పనిచేయుచు న్నాయని తెలిపారు

# జగనన్న తోనే చేనేతల అభివృద్ధి సాధ్యం..

## శ్రీమతి బుట్టా రేణుక వెల్లడి..



ఎమ్మిగనూరు ఆగష్టు 07 విభారె న్యూస్..చేనేతపురిలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వైయస్ఆర్ సిపి. 07-08-2024 తేదీన చేనేతల దినోత్సవం సందర్భంగా వైయస్ఆర్ సిపి కార్యాలయంలో పద్మశ్రీ మాచని సోమప్ప చిత్రపటానికి పూలమాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీమతి బుట్టా రేణుక జాతీయ చేనేతల దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో చేనేత ప్రాంతాలు ఉన్న ఎమ్మిగనూరునకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకోచ్చిన ఘనత మా తాత అయిన పద్మశ్రీ మాచని సోమప్ప కి చెందుతుందని, రాష్ట్రం లోనే పేరుగాంచిన ధర్మవరానికి దిటుగా ఎమ్మిగనూరును అభివృద్ధి చేసి చేనేతపురిగా పేరు తీసుకోచ్చారు అని ఎమ్మిగనూరు కేంద్రంగా అనేక పరిశ్రమలు ఏర్పాటుచేసి వేల మందికి ఉపాధి కల్పించారు అందుకే ఎమ్మిగనూరు పట్టణంలో నాలుగు రోడ్ల కూడలిలో పద్మశ్రీ మాచని సోమప్ప కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇప్పటికి ఎమ్మిగనూరు ప్రజలు ఆయనను స్మరించుకుంటున్నారు అని రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా బీసీలకు పెద్దపీట వేసింది మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి అందులో భాగంగానే చేనెతపురిగా పేరుగాంచిన ఎమ్మిగనూరు నియోజకవర్గనికి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించారని అందుకే ఈ ఎమ్మిగనూరు నియోజకవ ర్గనకు నేను పెద్దల సలహాల సూ చనలతో నా వంతుగా అభి వృద్ధి కి తొడ్పాడుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుల బుట్టా ప్రతుల్,మాజీ వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్, ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి ఆర్ బసిరెడ్డి, మాజీ శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచాని వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు,వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్,మాజీ ఎమ్మిగనూరు వివర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బండా నాగరాజు,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్లు బి.ఎన్. నాగరాజు, యు.కే రాజశేఖర్, కౌన్సిలర్లు నాగేశప్ప, నీలకంఠ, ఎం.కె శివప్రసాద్,అంపమ్మ, శివన్న,విశ్వనాథ రమేష్, వెంకటాపురం బజారి, రుద్రాక్షల బజారి, పాల శ్రీనివాసరెడ్డి, యు కె వీరేంద్ర,కోటకొండ నరసింహులు,మహబూబ్ బేగ్, డిష్ రఫీ,వడ్డే వీరేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, గోరవయ్య, కిబ్రియ,ఫయాజ్, గోనెగండ్ల టీచర్ మునెప్ప, చేనేత నాయకులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి

## టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07-- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వైయస్ ఆర్ నగర్ చాలా తీవ్రంగా నష్టపోయిందని చుక్క వర్షం కురవక పోయిన వైయస్ ఆర్ నగర్ ఇళ్లల్లోకి మురికి నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు తరుచూ రోగాల బారిన పడుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల పట్టణం వైయస్ ఆర్ నగర్ నందు వార్డు పర్యటనలో చేపట్టడంతో వార్డు నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు . అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి వార్డు మొత్తం కలియ తిరిగి ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైయస్ ఆర్ నగర్ లో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయిందని, కాలువలు సీల్ట్ తో నిండిపోయి మురికి నీరు రోడ్ల పై ప్రవహిస్తుందని, వార్డులో ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోయి కంప చెట్లు పెరిగిపోయి అక్కడ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు డెంగీ మలేరియా వ్యాధుల బారిన పడుతున్నారన్నారు . వార్డులో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు రాత్రుళ్ళు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని . ఈ సమస్యలన్నిటిని చూసి ఎన్ఎండి ఫిరోజ్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకోని వచ్చి తప్పక పరిష్కరిస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నగర్ . ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, ప్రసాద్ రెడ్డి, అనిల్ కుమార్ సింగ్, గౌస్, సౌభాగ్యవతి, ఆన్సర్, రాఘవేంద్ర, కోటీశ్వరుడు, పబ్బతి శివకుమార్, తాటికొండ మహేష్, అరుణాచలం ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ నాగార్జున, కౌన్సిలర్ జైనాభి, గుల్లి, ఖలీల్, షబ్బీర్, పబ్బతి రాము, పబ్బతి రాజు, మల్లెపోగు సురేష్, అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సూచనలు ఇచ్చిన సిడిపిఓ..

ఎమ్మిగనూరు ఆగష్టు 6 విభారె న్యూస్..గర్భిణీ స్త్రీలకు తల్లిపాల వారోత్సవాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోభాగంగా పట్టణంలోని బుధవారం గోనెగండ్ల బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ కాలనీ సెక్టార్లలో సిడిపివో సఫరుని సా, సూపర్వైజర్ జరీనా ల ఆధ్వర్యంలో చివరి రోజు అయిన బుధవారం గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరంగా వివరించారు.. తల్లి ఆరోగ్యము సగటున తన నవజాత శిశువుకు పాలు ఇవ్వడం ద్వారా రోజుకు 500 క్యాలరీలు ఖర్చు చేస్తుంది. ఇది శిశువు బరువును తగ్గించడంలో ఉపకరిస్తుంది. తల్లి పాలిచ్చే తల్లి తన రుతు చక్రం తిరిగి ప్రారంభించినప్పుడు కనీసం డెలివరీ తర్వాత మొదటి 5 నెలల వరకు గర్భనిరోధకం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ ను కతి జాబి, షమీనా బేగం, సరిత, శిరీష, వరలక్ష్మి, సమాధానమ్మ, సలీమా, ఆబీద, పద్మావతి, మరియమ్మ, సావిత్రి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి నిర్మూలనలో... యువత పాత్ర కీలకం..!

-నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి రోజా షేక్..



ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు పట్టణంలో రాఘవేంద్ర కాలనీ టీజే ప్రకాష్ రావు వారి నివాసము యందు నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు రాజేష్ శుక్లాజి ఆధ్వర్యంలో నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాదుగుండు ఈరన్న, వైస్ చైర్మన్ టీ జే ప్రకాష్ రావు సభ్యులు ఆధ్వర్యంలో జాతీయ కార్యదర్శి శ్రీమతి రోజా షేర్ మేడంని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి నిర్మూల లో పాత్ర పోషించాలన్నారు . అవినీతి నిర్మూలనలో యువత,మేధావులు, పాత్రికేయుల పాత్ర ఎంతైనా ఉందన్నారు.మన వంతుగా పేద ప్రజలకు అవినీతి నిర్మూలనలో అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు.15 రోజులకొకసారి మీటింగ్ ఏర్పరచుకుని అవినీతి నిర్మూలనపై అక్కడక్కడ అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న , మహారాష్ట్ర వైస్ చైర్మన్ మహబూబ్బాషా,వైస్ చైర్మన్ లు టి జే ప్రకాష్ రావు, విఠోబా,కర్నూలు జిల్లా సెక్రెటరీ మల్లికార్జున రావు, సుబ్బారెడ్డి, షఫీ ఉల్లా, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల సాల్మన్ రాజు కుమారుని వివాహానికి హాజరైన శ్రీమతి బుట్టా రేణుక..



ఎమ్మిగనూరు ఆగష్టు 6 విభారె న్యూస్..పట్టణ సమీపంలోని విశాల గార్డెన్ లో బుధవారం రోజు వైసీపీ నాయకులు, మల్లెల గ్రూప్ చైర్మన్ఫ్రెడ్ రాజు తమ్ముడు సాల్మన్ రాజు కుమారుడు వివాహానికి కర్నూలు జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ఎమ్మిగనూరు వైసీపీ ఇన్ ఛార్జ్ అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక, తనయుడు బుట్టా ప్రతూల్, వారు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు,సర్పంచ్, ఇన్ ఛార్జ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కర్నూలు టు చెన్నై ఇంద్ర బస్సు సర్వీసులు ప్రారంభం..

కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 06 విభారె న్యూస్..ప్రయాణికుల సౌకర్యార్థం నేటి నుండి కర్నూలు రెండో డిపో నుండి వారాంతములలో కర్నూలు నుండి చెన్నైకి ఇంద్ర ఏసి బస్సు సర్వీసులు నడపబడుచున్నవి. నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు, కడప, తిరుపతి మీదుగా బస్సులు నడపబడును. ప్రయాణికులు ఈ అవకాశమున వినియోగించుకోవలెనని కర్నూలు – 2 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్ తెలిపారు. కర్నూలు టు చెన్నై రాత్రి 8 గంటలకు రిజర్వేషన్ సర్వీసు నెంబర్ 6292, గురువారము,ఆదివారమురోజులలో8వతేదీ,11వ తేదీ,15,18,22, 25,29,1వ తేదీలలో, చెన్నై టు కర్నూలు రాత్రి 8 గంటలకు రిజర్వేషన్ సర్వీసునెంబర్6293శుక్రవారం,సోమవారములలో 9,12,16, 19,23,26,30,2 వ తేదీలలో బస్సులు నడపబడును. ప్రయాణికులు మీ టికెట్టును మీకు దగ్గరగా ఉన్న ఏటిబి ఏజెంట్ల వద్ద గాని ఆర్టీసీ బస్సు స్టేషన్ నందు గాని ఏపీఎస్ఆర్టీసీ. ఇన్ అనే వెబ్సైట్లో గానీ రిజర్వేషన్ చేసుకొనవచ్చు. చెన్నై వెళ్ళు ప్రయాణికులు సద్వినియోగ పరుచుకోగలరని డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్ తెలిపారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190